

# కరెంట్ అఫైర్స్ వీక్లీ రౌండప్

## జనవరి 26



❖ కేంద్ర ప్రభుత్వం దేశంలోని అత్యున్నత పురస్కారాలైన పద్మ అవార్డులను ప్రకటించింది. భారత సంతతికి చెందిన నోబెల్ బహుమతి విజేత వెంకట్రామన్ రామకృష్ణన్, అపోలో ఆసుపత్రుల అధినేత ప్రతాప్ చంద్రరెడ్డి, రిజర్వుబ్యాంకు మాజీ గవర్నర్ వై.వి.రెడ్డిలకు దేశరెండో అత్యున్నత పురస్కారం పద్మ విభూషణ్ వరించింది.



❖ 2009 సంవత్సరానికి గాను మత సామరస్య అవార్డులను కేంద్రం ప్రకటించింది. వ్యక్తుల విభాగంలో ప్రసిద్ధ సంస్కృత పండితుడు మహమ్మద్ హనీఫ్ ఖాన్ శాస్త్రి, సంస్థల విభాగంలో రాజస్థాన్‌కు చెందని మానవ హక్కులు, సామాజిక సంక్షేమ కేంద్రం ఎంపికయ్యాయి.



❖ రాజమండ్రి కేంద్రకారాగార సూపరింటెండెంట్ ఎ.జి.సాయినాథ్‌రెడ్డి జైళ్ల సంస్కరణల సేవా పురస్కారానికి ఎంపికయ్యారు.

❖ ప్రపంచ బిజినెస్ స్కూళ్ల ర్యాంకింగ్స్‌లో హైదరాబాద్‌లోని ఇండియన్ స్కూల్ ఆఫ్ బిజినెస్‌కి 12వ స్థానం లభించింది. ఫైనాన్షియల్ టైమ్స్ వీటిని ప్రకటించింది.

## జనవరి 27



❖ ప్రముఖ సినీ నటుడు గుమ్మడి వెంకటేశ్వరరావు (83) గుండెపోటుతో మరణించారు.

❖ శ్రీకాకుళం జిల్లాలోని నౌపడ చిత్తడి నేలలను రక్షితప్రాంతంగా ప్రకటించాలని రాష్ట్రానికి కేంద్రం సూచించింది.

❖ భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ ద్వారా ఈ ఏడాది శ్రీహరికోట నుంచి 5 రాకెట్లు ప్రయోగించనున్నట్లు షార్ డైరెక్టర్ ఎం.చంద్రదత్తన్ తెలిపారు.

❖ సమాచార ప్రజాసంబంధాల శాఖ వెబ్‌సైట్‌ను సచివాలయంలో మంత్రి గీతా రెడ్డి ప్రారంభించారు. ప్రభుత్వం అమలు చేసే అన్ని సంక్షేమపథకాల వివరాలు ఇందులో పెట్టనున్నట్లు తెలిపారు.




❖ వరల్డ్ ఎకనామిక్ ఫోరం శిఖరాగ్ర సమావేశాలు దావోస్‌లో ప్రారంభమయ్యాయి. ఈ సమావేశానికి భారతదేశం నుంచి కేంద్ర మంత్రులు ఆనంద్‌శర్మ, కల్‌నాథ్, మాంటెక్‌సింగ్ అహ్లూవాలియాలే కాక రాహుల్‌బజాజ్, మహేంద్రా, అజీం ప్రేమ్‌జీ, విజయ్‌మాల్యా, చందాకొచ్చర్, మల్లికాసారాభాయ్‌లతో పాటు మరో 100 మంది పాల్గొంటున్నారు. ఈ సమావేశంలో ప్రముఖంగా చర్చించే అంశం ఇంప్రూవ్ ద స్టేట్ ఆఫ్ ద వరల్డ్ : రీథింక్, రీడిజైన్, రీబిల్డ్.

❖ 104కు అనుసంధానంగా వచ్చే ఏడాది నుంచి టెలిమెడిస్ సర్వీసు అందుబాటులోకి తేనున్నట్లు మంత్రి పితాని సత్యనారాయణ అన్నారు.

## జనవరి 28



❖ శ్రీలంక ఎన్నికల్లో అధ్యక్షుడు మహింద రాజపక్సె (64) వరుసగా రెండోసారి ఘన విజయం సాధించారు.

❖ దీపం పథకం కింద గ్యాస్ కనెక్షన్ పొందడానికి తెల్లకార్డుదారులనూ అర్హులుగా పేర్కొంటూ ప్రభుత్వం నిబంధనలను సడలించింది. తాజాగా దారిద్ర్యరేఖకు దిగువన ఉండి, తెల్లరేషన్ కలిగి ఉన్నవారందరినీ దీపం లబ్దిదారులుగా ఎంపిక చేయాలని నిర్ణయించారు.



❖ దావోస్‌లో జరుగుతున్న 40వ ప్రపంద ఆర్థిక సదస్సులో విప్రో చైర్మన్, డబ్ల్యూఈఎఫ్ సహచైర్మన్ అజీజ్ ప్రేమ్‌జీ మాట్లాడారు. ప్రస్తుతం పర్యావరణానికి హాని కలిగిస్తున్న వాయువుల నుండి కాపాడేందుకు అవసరమైన సాంకేతిక పరిజ్ఞానాలకు తగినంత నిధులను సమకూర్చడంపై ప్రపంచదేశాలు దృష్టిసారించాల్సిన అవసరం ఉందన్నారు.

❖ ఉద్యోగులను యథేచ్ఛగా తొలగించే విధానాన్ని సుప్రీంకోర్టు తప్పుబట్టింది. ఇది రాజ్యాంగంలోని ప్రాథమిక హక్కులకు, మానవ హక్కులకు భంగకరమని పేర్కొంది.

## జనవరి 29



❖ తెలంగాణ అంశంపై సంప్రదింపులు జరిపి, మార్గదర్శక ప్రణాళిక తయారుచేయడానికి వచ్చేనెల మొదటి వారంలోపు కమిటీ వేయనున్నట్లు కేంద్ర హోం మంత్రి చిదంబరం వెల్లడించారు.

❖ భారత్, చైనా దేశాలు ప్రపంచ వృద్ధికి భవిష్యత్‌లో మూలస్తంభాలు కాగలవని అంతర్జాతీయ ఆర్థిక సదస్సులో విశ్లేషకులు అభిప్రాయపడ్డారు. ఇవి వృద్ధిచెందితే ఆసియా అత్యంత ప్రభావశీలంగా వ్యవహరిస్తుంది. అంతేకాక మొత్తం ప్రపంచంపైనా ఇవి ప్రభావాన్ని చూపగలవని పేర్కొన్నారు.

❖ విశాఖపట్టణం నౌకాశ్రయం ఆధునీకరణకు కేంద్రం రూ.441.10 కోట్లు కేటాయించింది. ఈ నిధులతో అవుటర్ హార్బర్‌లో బొగ్గు హ్యాండ్లింగ్ పనుల యాంత్రీకరణ, సరుకు రవాణా బెర్త్ ఆధునికీకరణ పనులు చేపట్ట నున్నారు.

❖ బొడ్డుతాడులోని మూలకణాల నిల్వకు డయాగ్నాస్టిక్ సేవలందిస్తున్న ప్యాథ్‌కేర్ హైదరాబాద్‌లోని మారేడుపల్లిలో బ్యాంకును ఏర్పాటు చేసింది. ఇది రాష్ట్రంలో మొదటిది. దక్షిణాదిలో రెండవది.



❖ కోరస్ చెస్ టోర్నీలో ప్రపంచ ఛాంపియన్ విశ్వనాథన్ ఆనంద్ విజయం సాధించారు.



## జనవరి 30

❖ వివిధ టీవీ ఛానళ్లలో ప్రసార మయ్యే నేర కథనాల కార్యక్రమాలు, దృశ్యాలు, హింసాత్మక, అసభ్యకర సన్నివేశాల ప్రసారాల్ని నిలిపివేస్తూ హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది.



❖ రాష్ట్రంలోని 5జిల్లాల్లోని 2.49 లక్షల హెక్టార్ల విస్తీర్ణంలో ఉన్న 200 మిలియన్ మెట్రిక్ టన్నుల ఇనుప, బంగారుఖనిజ నిల్వలను వెలికితీసేందుకు రాష్ట్ర ఖనిజాభివృద్ధి సంస్థ (ఏపీఎండీసీ), జాతీయ ఖనిజాభివృద్ధి సంస్థ (ఎన్ఎండీసీ) ఒప్పందం కుదుర్చుకున్నాయి. ఈ మేరకు ఎన్ఎండీసీ సీఎండీ రాణాసోమ్, ఏపీ ఎండీసీ ఎండీ ప్రవీణ్ ప్రకాష్ ముఖ్యమంత్రి కె.రోశయ్య సమక్షంలో ఒప్పంద పత్రాలపై సంతకాలు చేశాయి.

❖ ఎండోస్కోపిలో వచ్చిన అత్యాధునిక విధానాలతో సైనస్ శస్త్రచికిత్సలపై మా ఈఎన్‌టీ సంస్థ నిర్వహిస్తున్న మూడురోజుల సదస్సును ముఖ్యమంత్రి రోశయ్య ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ అంతరాతీయంగా హైదరాబాద్ వైద్యహబ్‌గా ప్రాముఖ్యతను సంపాదించుకుందని చెప్పారు.

❖ సీనియర్ కాంగ్రెస్ నాయకుడు, మాజీ కేంద్ర మంత్రి రామ్‌నివాస్ మీర్థా (86) న్యూఢిల్లీలోని గంగారామ్ ఆస్పత్రిలో కన్నుమూశారు.

❖ ప్రస్తుతం అమల్లో ఉన్న ఆర్థిక భావనలను సమీక్షించటం, సరికొత్త ధోరణులను పసిగట్టడం, లోటుపాట్లను గుర్తించడం, వాటికి పరిష్కారాలను ప్రతిపాదించడం మొదలగు 200 అంశాలు దావోస్ సదస్సులో చర్చించడం జరుగుతోంది. ఈ సమావేశాల్లో 6 అంశాలు ప్రధాన భూమికగా నిలిచాయి. అవి ప్రపంచ ఆర్థిక, సమాజిక సంక్షేమాన్ని పటిష్ఠపరిచేదెలా?, గ్లోబల్ రిస్కులను తగ్గిస్తూ వ్యవస్థాత్మక లోపాలను గుర్తించడం, సుస్థిరతపై భరోసా, భద్రత మెరుగుపరచేదెలా?, కొత్త విలువల ఆవిష్కారం, సమర్థ వ్యవస్థల నిర్మాణం.

❖ నిర్బంధ విద్యాహక్కు చట్టం అమలుకు మార్గం సుగమనం చేస్తూ రూపొందించిన నమూనా నియమ నిబంధనలకు కేంద్ర ఆమోదం తెలిపింది. 6-14 సం.ల వయస్సున్న పిల్లలకు ఉచిత నిర్బంధ విద్యను ప్రాథమిక హక్కుగా చేసింది. దీని ప్రకారం ప్రైవేటు పాఠశాలల్లో 25% రిజర్వేషన్ కల్పిస్తారు.

❖ మహారాష్ట్రలో పేద ప్రజలకు ఆరోగ్యశ్రీ తరహాలో వైద్యబీమా కల్పించడానికి కృషిచేస్తున్నామని ఆ రాష్ట్ర వైద్యమంత్రి సురేష్‌షెట్టి చెప్పారు. ప్రస్తుతం జీవనధాయి పథకం కింద రూ.20వేల వార్షికాదాయం ఉన్నవారికి రూ.1.50 లక్షల వరకు వైద్యబీమా అందిస్తున్నామన్నారు.

❖ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధులతో చేపట్టే రహదారుల పనులను కలెక్టరు గుర్తించి, ఆమోదించిన వాటిని గ్రామ పంచాయతీలే చేయాలని నిర్ణయిస్తూ గ్రామీణాభివృద్ధి శాఖ ముఖ్యకార్యదర్శి ఆర్.సుబ్రమణ్యం ఉత్తర్వులు ఇచ్చారు.

❖ పరపతి విధానాన్ని రిజర్వు బ్యాంకు గవర్నర్ దువ్వూరి సుబ్బారావు ముంబయిలో జరిగిన సమీక్ష సమావేశంలో ప్రకటించారు. నగదు నిల్వల నిష్పత్తిని 0.75% పెంచి 5.57%నికి చేర్చనున్నట్లు వెల్లడించారు. స్వల్పకాలిక రేట్లయిన రెపో, రివర్స్ రెపో రేట్లను యధాతథంగా ఉంచారు.



## జనవరి 31



❖ 62 ఏళ్ల తర్వాత మహాత్మాగాంధీ అస్థికలను హిందూ మహాసముద్రంలో నిమజ్జనం చేశారు. ఈ కార్యక్రమం మహాత్మాగాంధీ మనుమరాలు ఇలాగాంధీ నేతృత్వంలో జరిగింది.

❖ ప్రముఖ కళాకారుడు గజల్ శ్రీనివాస్ రెండోసారి గిన్నిస్‌బుక్‌లో చోటు సంపాదించారు. పాత్ ఆఫ్ మహాత్మాగాంధీ పాటను 125 భాషల్లో పాడి ఈ ఏడాది గిన్నిస్‌లో చోటు సంపాదించుకున్నారు.



❖ తెలుగు నాటకరంగ అభివృద్ధికి తమ ప్రభుత్వం విరివిగా ప్రోత్సాహం అందిస్తుందని రాష్ట్ర సమాచార, పౌరసంబంధాల శాఖ మంత్రి జె.గీతారెడ్డి పేర్కొన్నారు. నంది నాటకోత్సవాలు -2010 కార్యక్రమాన్ని ఖమ్మంలో ప్రారంభించారు.

❖ రాష్ట్రంలోని రేషన్‌షాపులను దశల వారీగా అన్ని వినియోగ వస్తువులను విక్రయించే విలేజ్‌మాల్స్‌గా మార్చేందుకు ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు వెయ్యిమందికి పైగా డీలర్లతో రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు సమావేశమయ్యారు. వీరి అభిప్రాయాలను తీసుకొని త్వరలో మాల్స్‌ను ఏర్పాటు చేయనున్నట్లు మంత్రి తెలిపారు.



❖ ఆస్ట్రేలియా ఓపెన్ మహిళల టైటిల్‌ను సెరెనా విలియమ్స్ సంపాదించుకుంది. బెల్జియంకు చెందిన హెనిన్‌ను ఓడించి టైటిల్‌ను పొందింది.

## ఫిబ్రవరి 01



❖ తిరుపతిలోని ఎస్వీ పశువైద్య విశ్వవిద్యాలయంలో నూతనంగా నిర్మించిన పరిపాలనా భవనాన్ని ముఖ్యమంత్రి కె.రోశయ్య ప్రారంభించారు. అనంతరం వైఎస్ఆర్ విగ్రహాన్ని ఆవిష్కరించారు.

❖ భారతరత్న లతామంగేష్కర్‌ను రాష్ట్ర సాంస్కృతిక శాఖ, ఆంధ్రప్రదేశ్ కళావేదిక సంయుక్తంగా సత్కరించాయి. ప్రైడ్ ఆఫ్ ఇండియా - కళా సరస్వతి సంగీత అవార్డు అందించాయి.

❖ శ్రీ వెంకటేశ్వర వేద విశ్వవిద్యాలయం మొదటి స్నాతకోత్సవంలో ఛాన్సలర్ హోదాలో రాష్ట్ర గవర్నర్ నరసింహన్ హాజరై మధ్యప్రదేశ్ గవర్నర్ రామేశ్వర్ ఠాకూర్‌కు గౌరవ డాక్టరేట్‌ను ప్రదానం చేశారు.



❖ సమాచారహక్కు చట్టంలో మార్పులు చేయనున్నట్లు కేంద్ర న్యాయశాఖ మంత్రి వీరప్ప మొయిలీ ప్రకటించారు. కళంకిత న్యాయమూర్తులకు పదోన్నతులు ఇవ్వకుండా ప్రభుత్వం చూస్తుందని పేర్కొన్నారు. దీనికోసం జడ్జీల జవాబుదారీ బిల్లును త్వరలోనే పార్లమెంటులో ప్రవేశపెడతామని తెలిపారు.



❖ ప్రపంచ నెంబర్ వన్ రోజర్ ఫెదరర్ ఆస్ట్రేలియన్ ఓపెన్ సింగిల్ టైటిల్‌ను కైవసం చేసుకున్నాడు. భారత్ ఆటగాడు లియాండర పేస్, జింబాబ్వేకు చెందిన కారా బ్లాక్‌తో కలిసి ఆస్ట్రేలియన్ ఓపెన్ మిక్స్‌డ్ టైటిల్‌ను గెలుపొందాడు.

❖ 2012 దక్షిణాసియా క్రీడలకు భారత్ ఆతిధ్యమివ్వనుంది. దక్షిణాసియా ఒలింపిక్ కౌన్సిల్ ఎగ్జిక్యూటివ్ కమిటీ సమావేశంలో ఈ మేరకు నిర్ణయం తీసుకున్నారు.